నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కామారెడ్డి

సోమవారం 2 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 2, 2023
KAMAREDDY
పేజీలు : 12
PAGES

ఎన్నికల

# జిమ్మిక్కే..!

మోదీ నోట పసుపు బోర్డు మాట

- తొమ్మిదేండ్లుగా పసుపు బోర్డు ఏర్పాటులో బీజేపీ తాత్సారం
- లోక్‌సభ ఎన్నికల్లోనూ బీజేపీది ఇదే ఒరవడి
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నిరంతర పోరాటం
- రేపు ఇందూరుకు రానున్న ప్రధాన మంత్రి మోదీ

**అసెంబ్లీ** ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీజేపీ కొత్త ఎత్తులకు తెర లేపింది. 2019 ఎన్నికల సమయంలోనే స్పష్టమైన హామీ ఇచ్చి ఇప్పటి వరకు పసుపు బోర్డు ఊసెత్తని బీజేపీ.. ఇప్పుడు కొత్త రాగం ఎత్తుకోవడంపై జిల్లా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇన్ని రోజులుగా పసుపు బోర్డు ఏర్పాటు సాధ్యం కాదని వాదించిన వారే ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రకటించడంపై రైతులు మండిపడుతున్నారు. పాలమూరులో ఆదివారం జరిగిన సభలో మోదీ చేసిన ప్రకటనపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేసీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక బోర్డు ఏర్పాటు సాధ్యం కాదని చెప్పిన వారే అనుకూలంగా నిర్ణయం తీసుకోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇదంతా ఎన్నికల జిమ్మిక్కేనని కొట్టి పారేస్తున్నారు. ఏది ఏమైనా పసుపు బోర్డు ప్రకటన ప్రధాని నోట రావడానికి బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన నిర్విరామ కృషి కారణమని రైతులు అంటున్నారు. ఎంపీగా ఉన్న సమయంలో కవిత చేసిన పోరాటంతోనే ఈ అంశం జాతీయ స్థాయిలో చర్చకు దారి తీసిందని వారంతా చెబుతున్నారు.

–నిజామాబాద్, అక్టోబర్ 1 (నమస్తే తెలంగాణ)

వివరాలు IV లో







మహ్మద్‌నగర్ మండల కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ కవిత, ఎంపీ బీబీపాటిల్ ఎమ్మెల్యే షిండే, జడ్పీ చైర్‌పర్సన్ శోభ

- గతంలో అన్నదాతలకు అడుగడుగునా కష్టాలు..
- ప్రస్తుతం రాష్ట్రంలో పండుగలా వ్యవసాయం
- 24 గంటల కరెంట్ ఇచ్చేటోళ్లు కావాల్నా.. 3 గంటలు ఇచ్చేటోళ్లు కావాల్నా
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- మహ్మద్‌నగర్ మండల ప్రారంభోత్సవం

# ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు

**రాష్ట్రంలో ప్రతి ఇంటికీ** సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. మహ్మద్‌నగర్ నూతన మండలాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ గతంలో అన్నదాతలు అడుగడునా కష్టాలు చవి చూశారని అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత వ్యవసాయం పండుగలా మారిందన్నారు. ప్రస్తుతం కొన్ని పార్టీల వారు మాయమాటలు చెబుతున్నారని, వారి మాటలు విని ఆగం కావొద్దని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీకి మండల ప్రజలు బతుకమ్మలు, బోనాలతో ఘనంగా స్వాగతం పలికారు.

–నిజామాబాద్, అక్టోబర్ 1

వివరాలు 8 లో

# బీఆర్‌ఎస్‌తోనే తెలంగాణ సస్యశ్యామలం

- రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు
- కాంగ్రెస్ హయాంలో ఇందిరమ్మ ఇండ్ల పేరిట బిల్లులు మింగేశారు
- సభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి
- కోటగిరి మండలం కల్లూర్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న స్పీకర్
- బాన్సువాడలో ఆర్యవైశ్య సంఘ భవన ప్రారంభోత్సవం

-వివరాలు 8 లో..



పోతంగల్ మండలం కల్లూర్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

## చేరికల జోరు..

- అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై..
- విప్ గంప సమక్షంలో కాంగ్రెస్ నాయకుల చేరిక

-8 లో..



పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పుతున్న విప్ గంప గోవర్ధన్